# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 15.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 279 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


గ్రూప్-3 ఫలితాలు

విడుదల

జీఆర్ఎల్‌ను ప్రకటించిన టీజీపీఎస్సీ

టాప్-10 జాబితాలో 9 మంది పురుషులే

› 11

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

పాడ్యమి

శనివారం, సూర్యోదయం: 6-24, సూర్యాస్తమయం: 6-26. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పగలు 2-33 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి ఉదయం 8-54 వరకు, తదుపరి హస్త. వర్జ్యం: సాయంత్రం 6-17 నుంచి రాత్రి 8-05 వరకు. రాహుకాలం: ఉదయం 9-25 నుంచి ఉదయం 10-55 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-24 నుంచి ఉదయం 8-01 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-02 నుంచి మర్నాడు ఉదయం 6-49 వరకు.



అసెంబ్లీ సమావేశాల నుంచి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సర్కారు కుట్ర

### పథకం ప్రకారమే నాపై సస్పెన్షన్ వేటు: జగదీశ్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీలో బీఆర్ఎస్ నుంచి ఎవరు మాట్లాడినా సస్పెండ్ చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యూహమని, పథకం ప్రకారమే తనపై సస్పెన్షన్ వేటు వేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. సభలో కుట్రపూరితంగా బీఆర్ఎస్ సభ్యుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ వాళ్లకే సమయం ఇస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం, ప్రభుత్వ వైఫల్యాలపై తాను మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ నేతలు గందరగోళం సృష్టించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గవర్నర్ ప్రసంగం గురించి కాంగ్రెస్ నుంచి ఒక్క సభ్యుడు కూడా మాట్లాడలేదని › 5వ పేజీలో



స్థాయిని దిగజార్చుకుంటున్న

## సీఎం రేవంత్

కేసీఆర్‌కు స్టేచర్‌ను చరిత్రే ఇచ్చింది

ఆయనే లేకపోతే.. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలకు తెలంగాణ జెండా ఉండేదా?

కేసీఆర్‌పై వ్యాఖ్యల్ని ఎవరూ హర్షించరు

రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్ › 3

### రేవంత్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఠాణాల్లో బీఆర్ఎస్ ఫిర్యాదు › 3

వంశీరాం.. హైడ్రా.. అనిరుధ్..

# పెద్దల ప్లానింగే!





'హైదరాబాద్‌లోని ఖాజాగూడలో వంశీరాం బిల్డర్స్ చేపట్టిన మ్యాన్‌హట్టన్ ప్రాజెక్టు అనేది అతిపెద్ద స్కాం. ఈ ప్రాజెక్టు చెరువు బఫర్ జోన్‌లో ఉన్నది. దీనిపై హైడ్రాకు ఫిర్యాదు చేస్తే కనీసం రసీదు కూడా ఇవ్వలేదు. ఈ వ్యవహారంపై అసెంబ్లీ జీరో అవర్‌లో ప్రశ్నిస్తా. ఈ వేల కోట్ల స్కాంపై అసెంబ్లీలోనే తేల్చుకుంటా!'

కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి రెండురోజుల కిందట అసెంబ్లీలో మీడియా చిట్‌చాట్‌లో చేసిన ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. రియల్ ఎస్టేట్ వర్గాలతోపాటు అధికార యంత్రాంగంలో, రాజకీయ నేతల మధ్య దీనిపైనే చర్చ జరుగుతున్నది. వంశీరాం బిల్డర్స్... హైడ్రా.. అనిరుధ్‌రెడ్డి.. అసలు ఏం జరిగింది? ఏం జరుగుతున్నది?? అంటూ ప్రముఖుల మధ్య ఒకటే గుసగుసలు. అసలేమిటీ కథ?

సంచలనంగా మారిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలు

మూడేండ్ల కిందటే 27.18 ఎకరాల ప్రభుత్వ భూమికి స్కెచ్

నిషేధిత జాబితా నుంచి ఆ భూమిని తొలగించిన ఓ అధికారి

సమాచారం అందిన వెంటనే అప్రమత్తమైన గత ప్రభుత్వం

సీసీఎల్ఏ ఉన్నతాధికారిని రంగంలోకి దింపి ఉత్తర్వులు రద్దు

ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్న కేసీఆర్ సర్కార్

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్లీ పాత ప్లాన్ అమలుకు పావులు

ముఖ్యనేత సూచనతో రంగంలోకి దిగి చక్కబెట్టిన ఓ మంత్రి

ప్రాజెక్టులో 2.5 లక్షల చదరపు అడుగుల డీల్‌తో రూట్ క్లియర్

స్థానికులు ఫిర్యాదు చేసినా తేల్చని రెవెన్యూ, హైడ్రా అధికారులు

హైదరాబాద్‌లో అత్యంత విలువైన వెస్ట్‌సిటీలో జరుగుతున్న ఒక రియల్టీ ప్రాజెక్టు గురించి మహబూబ్‌నగర్‌కు చెందిన ఒక ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడుతున్నరు? హైకోర్టు తీర్పులను కూడా లెక్కచేయకుండా 'చెరువుల పరిరక్షణ కోసం కూల్చివేతలకు' దిగిన హైడ్రా.. నిర్దాక్షిణ్యంగా పేదల షెడ్లనూ, మధ్యతరగతి ఇండ్లను పడగొడుతున్న హైడ్రా.. ఏ ఫిర్యాదూ లేకున్నా తనంతతానుగా అక్రమాలను పసిగట్టి పంజా విసురుతున్న హైడ్రా.. అధికారపార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే ఫిర్యాదు చేసినా ఎందుకు కార్యరంగంలోకి దుంకలేదు? అసలు అనిరుధ్‌రెడ్డి ఫిర్యాదు చేశారా? లేక ఫిర్యాదు అందినా, అందలేదని హైడ్రా చెప్తున్నదా? ఇందులో ఎవరిది నిజం.. ఎవరిది అబద్ధం? › 2

ఇంతకీ స్కాం చేసిందెవరు? దాని వెనక ఉన్నదెవరు? ఎందుకంటే ఇది అరకొర స్కాం కాదు! ఈ నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు కుదిరిన డీల్‌లో రెండున్నర లక్షల చదరపు అడుగులు అంటే సుమారు రూ.250-300 కోట్ల విలువైన స్థలం ముడుపుల కింద మారిందట! ఇంతకీ... ఆ ఇంట్రెస్టింగ్ స్కాం స్టోరీ ఏమిటో చూద్దామా!



ధాన్యం కొనుగోళ్లకు ఎక్కడా పుట్టని అప్పు

రుణాలు ఇచ్చేందుకు బ్యాంకుల వెనుకడుగు

సర్కారు గ్యారెంటీలు ఇస్తానన్నా ససేమిరా

# వడ్లు కొనేదెట్ల!

ఈ నెలాఖరు నుంచే ధాన్యం కొనుగోళ్లు.. అయోమయంలో పౌరసరఫరాల శాఖ

ఎన్సీడీసీని ఆశ్రయించిన ప్రభుత్వం.. 8 వేల కోట్ల మార్క్‌ఫెడ్ అప్పుకు ప్రతిపాదన

ఆ డబ్బులు వస్తేనే కొనుగోళ్లు చేపట్టేది!.. ఈ సారీ చెల్లింపులకు తిప్పలు తప్పవా?

రూ.400 కోట్లకుపైగా గత సీజన్ వడ్ల బకాయిలను రైతులకు చెల్లించని ప్రభుత్వం

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): అసలే పైసల్లేవు.. అప్పు పుడతలేదు.. గత సీజన్ ధాన్యం బకాయిలే పెండింగ్‌లో ఉన్నయి.. ఈ యాసంగి వడ్లు కొనేదెట్ల.. అని పౌరసరఫరా శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అప్పు ఎక్కడా పుట్టక, ధాన్యం కొనుగోళ్ల గడువు తరుముకొస్తుండటంతో అయోమయంలో పడ్డారు. అప్పులిచ్చేందుకు బ్యాంకులు కూడా ముందుకొస్తలేవని తెలిసింది. సర్కారు తరఫున గ్యారెంటీ ఇస్తామన్నా బ్యాంకులు ససేమిరా అంటున్నట్టుగా సమాచారం. ఈ దశలో ఇప్పటికే అన్ని బ్యాంకులను సంప్రదించిన సివిల్ సప్లై అధికారులు ఆశలు వదులుకున్నట్టు తెలిసింది. మరోవైపు ఈ నెలాఖరు నుంచి యాసంగి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యాసంగిలో సుమారు 57 లక్షల ఎకరాల్లో వరి పంట సాగైంది. దీంతో సుమారు 1.40 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఇందులో సుమారు 80 నుంచి కోటి టన్నుల ధాన్యం కొనుగోలును సివిల్ సప్లై లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిసింది. కనీసంగా 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు కోసమైనా ప్రభుత్వానికి రూ.18 వేల కోట్లు కావాలి. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చేందుకు అదనపు నిధులు అవసరం. ఈ నేపథ్యంలో ఇంత భారీ మొత్తం సమకూర్చుకోవడం › 6వ పేజీలో



కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతుంటే.. లిఫ్ట్ చేసే అవకాశం ఉండీ రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు ఈ నిర్లక్ష్యమే శాపంగా మారుతున్నది. లిఫ్ట్-1లో నాలుగు బాహుబలి మోటర్లను బిగించి 8 నెలలైనా నేటికీ వాటిని ప్రారంభించలేదు. వాటిని వాడుకొని ఉంటే ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగుకు ఎంతోకొంత ఊపిరి పోసినట్టయ్యేది.



వనపర్తి జిల్లాలో నీళ్లందక పొలాలు ఎండుతున్నాయి. పొట్టదశలో ఉన్న పంటలను కాపాడుకోవడం కోసం రైతులు చేస్తున్న ప్రయత్నం అంతాఇంతా కాదు. కొందరు ట్యాంకర్లతో నీళ్లు పెడుతుంటే.. ఆర్థికంగా అంత శక్తి లేనివారు పంటలను అలా వదిలేస్తున్నారు. పెద్దగూడెం తండాలో నీళ్లు లేక 15 మంది రైతులకు చెందిన 40 ఎకరాలు ఎండింది. ఆ పంటను బర్రెలు, గొర్రెలు మేస్తున్నాయి.

# 8 నెలలు.. ఇంకెన్నాళ్లు?

పాలమూరు పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

లిఫ్ట్-1లో సిద్ధంగా నాలుగు బాహుబలి మోటర్లు

రోజుకు టీఎంసీ లిఫ్ట్ చేసే సామర్థ్యంతో ఏర్పాటు

నేటికీ దానిని ప్రారంభించని రేవంత్ ప్రభుత్వం

కృష్ణానదికి వరద వచ్చినా ఎత్తిపోయలేని దుస్థితి

గత ప్రభుత్వంలోనే నార్లాపూర్‌లో 90%పనులు

మిగిలినవీ పెండింగ్‌లో పెట్టిన కాంగ్రెస్ సర్కార్

కొల్లాపూర్, మార్చి 14: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శాపంగా మారుతున్నది. ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లాకు నీటిని అందించాలన్న లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం 2015లో ఈ పథకం పనులను ప్రారంభించింది. కేసీఆర్ ప్రభుత్వమే దాదాపు 90% పనులను పూర్తి చేసింది. మిగిలిన 10% పనులను పూర్తిచేయడంలో రేవంత్‌రెడ్డి సర్కారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నిజానికి, పాలమూరు ప్రాజెక్టులో నాలుగు బాహుబలి మోటర్లు నది నీటిని ఏ క్షణమైనా ఎత్తిపోసేందుకు సిద్ధంగా ఉన్నాయి. రోజుకు ఒక టీఎంసీ నీటిని ఎత్తిపోసే సామర్థ్యం ఉన్నా, కృష్ణానదిలో నీళ్లు ఉన్నా మోటర్లు ఖాళీగా ఉన్నాయి. గతంలో కేసీఆర్ ప్రారంభించిన మోటర్-1 నుంచి నార్లాపూర్ రిజర్వాయర్‌లోకి 2 టీఎంసీలు ఎత్తిపోశారు. ప్రస్తుతం ఆ నీళ్లే అక్కడ ఉన్నాయి. తర్వాత రేవంత్ ప్రభుత్వం చుక్కనీరు కూడా లిఫ్ట్ చేయలేదు. ఈ ఏడాది › 6వ పేజీలో

ఇప్పటికి రాలిన మట్టిపూలు 449

### రుణభారం.. ఇద్దరి బలవన్మరణం

దిగుబడులు లేక.. అప్పులు తీర్చలేక.. › 6

ఖమ్మం, భూపాలపల్లి జిల్లాల్లో విషాదం

### కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

› 6

పంటకు నీళ్లు పెడుతుండగా విద్యుదాఘాతం





Creative Visualization. Terms and Conditions Apply. New Packaging Design as compared to the old pack. Garg R et al. Int J Reprod Contracept Obstet Gynecol. 2018 Jun;7 (6):2222-2225. Applicable for women over age 30. Refer to pack for details. *Applicable for walk-in tests at all Apollo Diagnostic Centers. Additional ₹50 to be charged for home sample collections. Price may vary across cities. Offer valid from 1st March 2025 to 30th April 2025.





## కస్టడీలో యువకుడి మృతి!



పోలీసులు కొట్టడమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

నిజామాబాద్‌లో ప్రభుత్వ దవాఖాన ఎదుట ఆందోళన

గుండెపోటుతోనే మరణించాడంటూ కమిషనర్ ప్రకటన › 8

మృతుడు సంపత్ శరీరంపై బలమైన గాయాలు ఉన్నాయి

సిట్టింగ్ జడ్జితో విచారించాలి: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

## సీఎంఆర్ఎఫ్‌లో స్వాహా పర్వం?

కాంగ్రెస్ నేతల అక్రమ దందా!

ఒకరి చెక్కులు మరొకరి ఖాతాల్లోకి › 11

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటలో బాధితుడికి రూ.60 వేలకు టోకరా

రూ.20-30 లక్షల వరకు పక్కదారి?

బయటకు పొక్కకుండా జాగ్రత్తలు